క్లుప్తంగా

చికిత్స పొందుతున్న ఇద్దరు వ్యక్తులు మృతి


దశరథం (ఫైల్)

గణపురం: పురుగుల మందు తాగి చికిత్స పొందుతున్న ఇద్దరు వ్యక్తులు మంగళవారం మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని సీతారాం పురానికి చెందిన దశరథం(35) వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో సోమవారం రాత్రి పురుగుల మందు సేవించగా గమనించిన కుటుంబీకులు 108లో ములుగు సివిల్ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. అదేవిధంగా మండలంలోని రవినగర్ చెంచుకాలనీకి చెందిన శీలం సంపత్(40) మద్యానికి బానిసై పనికి వెళ్లడం లేదు. దీంతో భార్య రజిత మందలించగా మనస్తాపం చెందిన సంపత్ పురుగుల మందు తాగాడు. వెంటనే ఆయనను 108లో ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

చిట్యాలలో..


సదయ్య (ఫైల్)

చిట్యాల: పురుగుల మందు తాగి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని గిద్దెముత్తారం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై ఎండీ షాఖాన్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలో గిద్దెముత్తారం గ్రామానికి చెందిన సదయ్య(40) భార్య గతంలో మృతి చెందింది. దీంతో ఒంటరిగా ఉంటు మద్యానికి బానిసై మద్యం మత్తులో నాలుగు రోజుల క్రితం పురుగుల మందు తాగాడు. గ్రామస్తులు అతనిని వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారు జామున మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి బంధువు పంచిక కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతిడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇద్దరు పిల్లలు అనాథలుగా మారడంతో గ్రామంలో విషాదం నెలకోంది.

రేగొండ మండలం వెంకటేశ్వర్లపల్లిలో..

టేకుమట్ల(రేగొండ): పరుగుల మందు తాగి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన రేగొండ మండలంలోని వెంకటేశ్వర్లపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన బానోతు ఓంకార్(40) కొన్ని రోజులుగా కడుపునొప్పితో బాధపడతూ.. నొప్పి భరించలేక ఈ నెల 14న ఇంట్లోని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించి చికిత్సనందిస్తున్నారు. కాగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి..

భూపాలపల్లి రూరల్: చేపల వేటకు వెళ్లిన ఓ వ్యక్తి చెరువులో పడి మృతి చెందాడు. ఈ ఘటన మంగళవారం భూపాలపల్లి మండలంలోని పంబాపూర్ గ్రామ భీంఘన్‌పూర్ చెరువులో జరిగింది. రాజీవ్‌నగర్ గ్రామానికి చెందిన కొడిపె దేవేందర్ (33) సోమవారం మధ్యాహ్నం చేపలు పట్టేందుకు చెరువులోకి వెళ్లి మృతి చెందాడు. మంగళవారం సాయంత్రం దేవేందర్ మృతదేహం కనిపించిందని గ్రామస్తులు తెలిపారు.

నడుంనొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య


మునీందర్ (ఫైల్)

కాటారం: నడుంనొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కాటారం మండలం దేవరాంపల్లిలో మంగళవారం చోటు చేసుకొంది. ఎస్సై శ్రీనివాస్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవరాంపల్లికి చెందిన పిలుమర్రి మునీందర్(38) స్థానికంగా కిరాణం నిర్వహిస్తూ గత కొన్ని రోజులుగా నడుంనొప్పితో బాధపడుతున్నాడు. నాలుగు రోజుల కిందట వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చూయించుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నడుంనొప్పి కారణంతో మునీందర్ ఇటీవల మద్యం అధికంగా సేవిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఇదే క్రమంలో మునీందర్ సోమవారం ఉదయం టిఫెన్ తీసుకొస్తానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు ఆరా తీసినప్పటికి ఆచూకి దొరకలేదు. మంగళవారం ఉదయం మృతుని కుమారుడు సెలఫోన్ లొకేషన్ ఆధారంగా పొలం వద్దకు వెళ్లి చూడగా మునీందర్ చెట్టుకు ఉరి వేసుకొని ఉన్నట్లు గుర్తించారు. వివరాలు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహదేవపూర్ సామాజిక వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మల్హర్: తాడిచర్లలో..



మల్హర్: కొయ్యూరులో..



మొగుళ్లపల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



మొగుళ్లపల్లి: పోతుగల్లులో..



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య


కాళేశ్వరం: నగదు అందజేస్తున్న సర్పంచ్


చిట్యాల: నైన్‌పాకలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


మహదేవపూర్‌లో..


గణపురంలో..


చిట్యాల: నవాబుపేటలో ..


మహాముత్తారం: బోర్లగూడెంలో..


చిట్యాల: చల్లగరిగలో ..

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలలతో పాటు కళాశాలల్లో విద్యాదినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు జాతీయ జెండా ఆవిష్కరించి గ్రామాల్లో విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. మన బడి–మన ఊరు కార్యక్రమంలో భాగంగా నిర్మించిన నూతన నిర్మాణాలను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. పలు పాఠశాలల్లో పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన వారికి బహుమతులు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ప్రైవేట్‌కు దీటుగా మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


మహాముత్తారంలో..


కాటారంలో..


చిట్యాల: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..


కాళేశ్వరం: రాగిజావ పంపిణీ..

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి


బుట్టల తయారీని పరిశీలిస్తున్న సీజీఎం సుశీల్ చింతల్

కాటారం: మహిళలు అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని నాబార్డ్ సీజీఎం సుశీల్ చింతల్ అన్నారు. మండల కేంద్రంలో ఎలిఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తాటి ఆకుల బుట్టల తయారీ కేంద్రాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. తయారు చేస్తున్న విధానం, ఖర్చు, తయారీపై మహిళల ఆసక్తి తదితర అంశాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. మహిళల అభివృద్ధి కోసం నాబార్డ్ ద్వారా పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మహిళలు జీవనోపాధి పెంపొందించుకునేలా ఇలాంటి ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సీజీఎం వెంట డీడీఎంలు చంద్రశేఖర్, రవి ఉన్నారు.

కబ్జాదారులపై చర్య తీసుకోవాలి

మల్హర్: మండలంలోని పెద్దతూండ్ల ఉర చెరువును కబ్జా చేస్తున్న కబ్జాదారులపై చర్య తీసుకోవాలని రైతులు తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. చెరువు మొత్తం 210 ఎకరాలు విస్తీర్ణం ఉండగా ప్రసుత్తం 50 ఎకరాల వరకు అన్యాక్రాంతం అయిందని వినతిలో పేర్కొన్నారు. కబ్జా వలన రైతులకు పొలాలకు, పశువులకు తీవ్ర నీటి కొరత ఏర్పడుతుందని తెలిపారు. కబ్జాకు గురి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను డిమాండ్ చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో రాధాకృష్ణ, కుమార్, సమ్మయ్య, మహేందర్, పెద్ద రవి, సతీష్, రామయ్య, కొంరయ్య తదితరులు ఉన్నారు.

రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యం


మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లిరూరల్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని టీపీసీసీ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన పట్టణంలోని 30 వార్డులకు చెందిన ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్‌తో పాటు గండ్ర సత్యనారాయణరావు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ వచ్చే అన్ని ఎన్నికల్లో గెలిచి అధికారాన్ని కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీనేనన్నారు. సమావేశం అనంతరం భూపాలపల్లి అర్బన్ నూతన పార్టీ కమిటీని, పట్టణంలోని 30 వార్డుల కమిటీని, వివిధ అనుబంధ సంఘాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పిప్పాల రాజేందర్, వైస్ ప్రెసిడెంట్లుగా కన్నె బోయిన వేణుగోపాల్, పొనగంటి శ్రీనివాస్, అమరవేణి సంపత్‌రావు ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యుడు చల్లూరి మధు, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ఎస్ఎస్‌యూఐ జిల్లా ప్రెసిడెంట్ బట్టు కరుణాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి భువన సుందర్, నాయకులు బుర్ర కొమురయ్య, శ్రీనివాస్, రాజేందర్, సమ్మయ్యనాయక్, ఐఎన్‌టీయూసీ నాయకులు జోగ బుచ్చయ్య, పసునూటి రాజేందర్, వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉపేందర్‌రెడ్డి

టేకుమట్ల(రేగొండ): రైతులు భూసార పరీక్షలు చేయించుకుని పంటలను వేసుకోవాలని మారీ స్వచ్ఛంద సంస్థ అధికారి ఉపేందర్‌రెడ్డి సూచించారు. మంగళవారం రేగొండ మండలంలోని రంగయ్యపల్లిలో భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంటల దిగుబడి సాధించాలంటే రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేపించుకోవాలన్నారు. అనంతరం పసిడి పంట ఫౌండేషన్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. భూసారం పెంచుకునేందుకు సుమారు 15–20 రకాల ధాన్యాలతో పాటు, పచ్చిరొట్టను భూమిలో వేయాలన్నారు. ఐపీఎం పద్ధతిలో మిర్చి పంటలను పండించడం ద్వారా మార్కెట్ రేట్ అధికంగా వస్తుందన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న శీనుబాబు

మల్హర్: మండలంలోని తాడిచర్ల గ్రామానికి చెందిన ఆర్ని దశరథం కొన్ని నెలల క్రితం ప్రమాదంలో మృతి చెందాడు. ఈ మేరకు దశరథం కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో రూ.2లక్షల విలువ గల రాజీవ్‌గాంధీ ప్రమాద బీమా చెక్కు మంజూరైంది. దీంతో కాంగ్రెస్ నాయకుడు దుద్దిళ్ల శీనుబాబు లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు ఎల్లవేళల అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ, వల్లెకుంట సర్పంచ్ శనిగారపు రమేష్, కొయ్యూరు ఉపసర్పంచ్ మమత, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కాంత్రి, నాయకులు వోన్న తిరుపతిరావు, ఆర్ని ఉదయ్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఉత్తమ అవార్డు


అవార్డు అందుకున్న పిడిసిల్ల సర్పంచ్

మొగుళ్లపల్లి: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో అటవీశాఖ ఆధ్వర్యంలో హరితోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, హోంమంత్రి మహమ్మద్ అలీ, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా నుంచి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, పిడిసిల్ల సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బొంకూరి శ్రీకాంత్‌కి అవా ర్డులు అందుకున్నారు. హరితహారం ద్వారా పచ్చదనం పెంచినందుకు అవార్డులు అందుకున్నట్లు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం


చిట్యాల: ర్యాలీ తీస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులు


మల్హర్: చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న సరస్వతి

కాటారం: అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం లభిస్తుందని సీడీపీఓ రాధిక అన్నారు. కాటారం మండలం ధన్వాడ, దామెరకుంట, అల్లీపూర్ గ్రామాల్లో మంగళవారం అంగన్‌వాడీ బడి బాట కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేపట్టారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ.. రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలందరిని అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దామెరకుంట ఎంపీటీసీలు బాసాని రవి, రాజమణి, సూపర్‌వైజర్ వీణ, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు కారెంగుల శ్రీలత, రజిత, శ్రీలతరెడ్డి, వెంకటలక్ష్మి, ఈశ్వరి, సుజాత, పసుమతి, జయలక్ష్మి, త్రివేణి, రాజ్యలక్ష్మి, కౌసల్య, స్వప్న, రజిత పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని కైలాపూర్ శివారు శాంతినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీఓ అవంతి హాజరై మాట్లాడుతూ.. పిల్లలను అంగన్ వాడి కేంద్రానికి పంపించాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం ముగ్గురు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జయపాల్, సూపర్‌వైజర్ జయప్రద, టీచర్లు రజిత, కవిత, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మల్హర్: మూడు సంవత్సరాలు దాటిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు చేర్పించాలని అంగన్‌వాడీ సూపర్ వైజర్ సరస్వతి అన్నారు. మండలంలోని తాడిచర్ల గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం అంగన్‌వాడీ బడి బాట నిర్వహించారు. కేంద్రంలో పిల్లలకు సిలబస్ ప్రకారం ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నిర్వహించి పాఠాలు నేర్పించడం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం తాడిచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఆరు నెలలు దాటిన పిల్లలకు అన్నప్రసాన నిర్వహించారు. సర్పంచ్ సుంకరి సత్తయ్య, అంగన్‌వాడీ టీచర్లు వెంకట నర్సమ్మ, విజయకుమారి, బాలమ్మ, అరుణ, జయప్రద, లక్ష్మి, ధనలక్ష్మి, ఆయా పాల్గొన్నారు.

మహదేవపూర్‌లో..

మహదేవపూర్: మండలంలోని పలు గ్రామల్లో సూపర్‌వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో మంగళవారం అంగాన్‌వాడీ బడిబాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు లక్ష్మారెడ్డి, కిష్టయ్య, సమ్మక్క, టీచర్లు శోభ, శాంత, సంతోషి, అంజలి, జయ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

చేయూత


ఆర్థిక సాయం అందజేస్తున్న సభ్యులు

పలిమెల: మండలంలోని సర్వాయిపేట గ్రామానికి చెందిన కల్లూరి మణెమ్మకు ముగ్గురు కుమార్తెలు, కొన్ని సంవత్సరాల క్రితం మణెమ్మ భర్త కిష్టయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పటి నుంచి మణెమ్మ కుమార్తెలతో కలిసి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేది. ఇలా కూలి పనులు చేసుకుంటూనే ఇద్దరు కూతుళ్ల వివాహం చేసింది. కాగా మణెమ్మ ఇటీవల అనారోగ్యం పాలు కావడం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంది. ఈనెల 28న తన మూడో కుమార్తె అయిన పూజిత వివాహం పెట్టుకోవడంతో విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి, జిల్లా ఇన్‌చార్జ్ సాంబరాతి పోచన్నలు వివాహానికి ఆర్థిక సాయంగా రూ.5 వేలు అందించి చేయూతనిచ్చారు. అలాగే పెళ్లి వస్త్రాలు, పెండ్లికి సరిపడా వంటాసామగ్రి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మహాదేవపూర్ మండల ఇన్‌చార్జ్ అనకరి అశోక్, దుర్గం సురేష్, కల్లురి వెంకట్, పాగే రాజయ్య, జడ్డి భాస్కర్, బిడేం వినయ్, జనగాం నాగరాజు, చింతకింది రాజు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం

● ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి రూరల్: రైతు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ అధికారులు, రైతుబంధు సమితి నాయకులు, ఫర్టిలైజర్ యజమానులు, రైస్ మిల్లర్ల యాజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 1001 సాగు వల్ల మిల్లర్లకు ఎగుమతిచేయగంలో ఇబ్బందుల దృష్యా ప్రభుత్వం ఆ రకాన్ని సాగు చేయవద్దని తెలిపారు. ఫర్టిలైజర్‌షాపుల యజమానులు ఈ విత్తనాలను రైతులకు అమ్మవద్దన్నారు. వర్షాలు మోస్తారుగా కురిసిన తర్వాతనే విత్తనాలు విత్తాలన్నారు. ఇటీవల నష్టపోయిన పంటలకు పది రోజుల్లో పరిహారం అందించనున్నట్లు తెలిపారు. ఈ నెల చివరిలో రైతులకు రైతుబంధు వేయనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు హింగే మహేందర్, ఫర్టిలైజర్ షాపుల జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, రైస్‌మిల్లర్లు, పాల్గొన్నారు.

అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దు


గొత్తికోయలతో మాట్లాడుతున్న ఎస్సై సుధాకర్

మహాముత్తారం: గ్రామాల్లో అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దని ఎస్సై సుధాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని దండెపల్లి గుత్తికోయలగూడెంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. అనంతరం గొత్తికోయలతో మాట్లాడుతూ.. పిల్లలను బడికి పంపించాలని ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు కలిగి ఉండాలని వారికి సూచించారు. గూడెంలో ఏమైన సమస్యలంటే పోలీస్ స్టేషన్‌కు వచ్చి సమాచారం అందించాలని సూచించారు. ఎస్సై వెంట సీఆర్పీఎఫ్, సివిల్‌పోలీసులు ఉన్నారు.

ప్రశంస పత్రం అందజేత



కాటారం: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ సిరిసిల్ల ప్రసాద్ ఉత్తమ ఆపరేటర్‌గా పురస్కారం అందుకున్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లాలోని టేకుమట్లలో మంగళవారం నిర్వహించిన విద్యా దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేశ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రంతో పాటు మెమెంటో అందుకున్నారు. అలాగే పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చి మండల టాపర్‌గా నిలిచిన మండలంలోని గంగారం మోడల్ పాఠశాలకు చెందిన గాయత్రిని వారు అభినందించారు. విద్యార్థినికి ప్రశంసాపత్రంతో పాటు మెమొంటో అందజేసినట్లు ప్రిన్సిపాల్ మధు తెలిపారు.